



తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి-4 సంచిక-334 | హైదరాబాద్ | సంపాదకులు బి. అనిల్ కుమార్ | గురువారం 6, మార్చి 2025 | హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-


# ఎమ్మెల్సీ "ఛాంపియన్ ట్రోఫీ" బీజేపీదే !

- బీజేపీ కార్యకర్తల పోరాటాలకు హ్యాట్సాఫ్
- డబ్బులు పంచి గెలవాలనుకున్న కాంగ్రెస్ చెంప దెబ్బ
- కాంగ్రెస్ పై యుద్ధ భేరీ మోగిస్తున్నాం
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**అక్షర విజేత, కరీంనగర్,**

తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల 'ఛాంపియన్ ట్రోఫీ'లో బీజేపీ విజయం సాధించిందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఈరోజు (బుధవారం) రాత్రి పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి గెలిచిన అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి సంబరాల్లో పాల్గొన్నారు. సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఒక వర్గానికి కొమ్ము కాస్తున్న కాంగ్రెస్ కు ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు గుణపాఠమన్నారు. బీజేపీ కార్యకర్తల పోరాటాలకు హ్యాట్సాఫ్ అని,

-మిగతా 2లో

# కానరాని కార్మికుల ఆచూకీ

- టన్నెల్‌లో తోడిన కొద్దీ పైనుంచి పడుతున్న మట్టి
- 24 గంటలూ రెస్క్యూ టీమ్‌ల సాహస చర్యలు
- సొరంగంలో రోబోటిక్ అధికారుల పరిశీలన
- ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ సహాయక చర్యల పురోగతిపై సమీక్ష
- రెండ్రోజుల్లో కొలిక్కి వచ్చే అవకాశం..

**అక్షర విజేత, హైదరాబాద్:**

ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో మట్టిని బయటకు తోడేస్తున్న కొద్దీ పైనుంచి పడుతోంది. రెస్క్యూ టీమ్‌లు 24 గంటలు పనిచేస్తున్నా కార్మికుల ఆచూకీ తెలుసుకోవడంలో అడుగు ముందుకు పడటం లేదు. కన్వేయర్ బెల్ట్ మరమ్మతు తర్వాత.. గంటకు 800 టన్నుల మట్టిని బయటికి తరలిస్తున్నా అంతకుమించి మన్ను పైనుంచి పడుతోంది. మరోవైపు టన్నెల్ బోరింగ్ మిషన్ చివరలో కార్మికులు ఇరుక్కున్నారేమోనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బోరింగ్ మిషన్ చివరి వరకు విడగొట్టి దానిని బయటకు పంపాలనే యోచనతో రెస్క్యూ టీమ్‌లు కదులుతున్నాయి. ఈ సమయంలో రోబోతో పనులు చేయించాలన్న కారణంతో అధికారులు నిపుణులను పిలిపించారు.



-మిగతా 2లో



# జూలై 3 నుంచి అమర్నాథ్ యాత్ర !

**అక్షర విజేత, అమర్‌నాథ్**

అమర్‌నాథ్ పుణ్యక్షేత్ర బోర్డు.. అమర్నాథ్ యాత్ర తేదీలను ఖరారు చేసింది. జమ్మూ కాశ్మీర్‌లోని పవిత్ర అమర్‌నాథ్ గుహకు వార్షిక యాత్ర జూలై 3న ప్రారంభం కానుంది. 39 రోజుల పాటు కొనసాగునున్న ఈ యాత్ర ఆగస్టు 9న ముగుస్తుంది. అమర్‌నాథ్ పుణ్యక్షేత్ర బోర్డు ఛైర్మన్ జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా అధ్యక్షత వహించిన పుణ్యక్షేత్ర బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. తేదీలు నిర్ణయించడంతో తీర్థయాత్రకు సజావుగా ఏర్పాట్లు జరిగేలా చూసుకోవడంపై అధికారులు దృష్టి సారించారు. అమర్‌నాథ్యాత్రకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరలోనే ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. పవిత్ర మందిరం సందర్శనకు పెద్ద సంఖ్యలో భక్తులకు తరలి వస్తారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణం సులభంగా అయ్యేలా అధికారులు ఏర్పాట్లు చేస్తారు. అలాగే భక్తులకు భద్రత, వైద్య సదుపాయాలు కల్పిస్తారు.



# చంద్రబాబు సమన్యాయం, రెండు కళ్ల సిద్ధాంతం వట్టి మాటలే

- నాడు ప్రాజెక్టులను అడ్డుకున్నడు, నేడు నీటిని అక్రమంగా తరలించే యత్నం చేస్తున్నడు
- తెలంగాణకు అన్యాయం చేయడంలో
- చంద్రబాబైనా, జగన్ అయినా ఇద్దరిదీ ఒకే బాట
- చోద్యం చూస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- తెలంగాణ నీటి హక్కుల కోసం ఎప్పటికీ పోరాటం చేసేది బీఆర్ఎస్ నే

వివరాలు 5లో..



# ఉమెన్స్ డే వేడుకల ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష !

**అక్షర విజేత, హైదరాబాద్:**

మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సీఎస్ శాంతికుమారి అధికారులను ఆదేశించారు. మహిళలు భారీ సంఖ్యలో హాజరవుతున్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు. 8న పరేడ్ గ్రౌండ్‌లో జరుగనున్న మహిళా సదస్సు ఏర్పాట్లపై



# సఫారీలకు షాకిచ్చిన కివీస్..

- సెమీస్ లో న్యూజిలాండ్ ఘన విజయం !
- ఫైనల్స్ లో భారత్ తో ఢీ

వివరాలు 2లో..

# సఫారీలకు షాకిచ్చిన కివీస్..

అక్షర విజేత, హైదరాబాద్:

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో న్యూజిలాండ్ జట్టు ఫైనల్లోకి దూసుకెళ్లింది. ఈరోజు లాహోర్‌లో జరిగిన సెమీస్‌లో దక్షిణాఫ్రికా జట్టుకు షాకిచ్చిన కివీస్%ొా%50 పరుగుల తేడాతో గెలిచి ఫైనల్స్‌లోకి ప్రవేశించింది. ఇక మార్చి 9న (ఆదివారం) జరగనున్న తుది పోరులో కివీస్ జట్టు టీమిండియాతో ఢీ కొననుంది.

కాగా, నేటి మ్యాచ్ లో కివీస్ నిర్దేశించిన 363 పరుగుల భారీ ఛేదనలో%ొా% దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా (56), రాస్సీ వాన్ డెర్ డుసెన్ (69) అర్ధ సెంచరీలతో విజృంభించారు. ఇక ఆఖర్లో మోత మోగించిన డేవిడ్ మిల్లర్ (100) సెంచరీ సాధించాడు. అయితే మిగిలిన వారు అంతగా రాణించకపోవడంతో వారి ప్రయత్నాలు ఫలించలేదు. న్యూజిలాండ్ బౌలర్లలో కెప్టెన్ మిచెల్ సాంట్నర్ మూడు వికెట్లు తీశాడు. మాట్ హెన్రీ, గ్లెన్ ఫిలిప్స్ రెండేసి వికెట్లు పడగొట్టగా.. మైకేల్ బ్రేస్‌వెల్, రచిన్ రవీంద్ర తలో వికెట్ తీశారు.

అంతకముందు బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవ్లలో 6 వికెట్ల నష్టానికి 362 పరుగులు సాధించి. ఛాంపియన్స్ ట్రోఫీ లోనే రికార్డు స్కోర్ నమోదు చేసింది. కివీస్ టాపార్డర్ బ్యాటర్లలో యువ ఆటగాడు రచిన్ రవీంద్ర %-% కేన్ విలియమ్సన్ సఫారీలపై శతకాలతో గర్జించారు. సెంచరీలతో చెలరేగిన రచిన్ రవీంద్ర (101 బంతుల్లో 13 ఫోర్లు, 1 సిక్స్ 108) %-% కేన్ విలియమ్సన్ (94 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్ 102) రెండో వికెట్ కు 154 బంతుల్లో 164 పరుగుల జోడించారు.



రచిన్ %-% విలియమ్సన్ ఔటైన తరువాత ఆఖరి ఓవర్లలో క్రీజులోకి వచ్చిన డారిల్ మిచెల్ (37 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్ 49), గ్లెన్ ఫిలిప్స్ (27 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్ 49 నాటౌట్) ధానాధన్ బౌండరీలతో విరుచుకుపడి.. తృటిలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నారు.

దక్షినాఫ్రికా బౌలర్లలో లుంగీ నిగిడి మూడు వికెట్లు తీయగా.. కగిసో రబడ రెండు, వియాన్ మల్డర్ ఒక్క వికెట్ దక్కించుకున్నారు.

# ఎమ్మెల్సీ "ఛాంపియన్ ట్రోఫీ" బీజేపీదే !

బీజేపీకి అండగా నిలిచిన ఓటరు మహాశయులకు శిరస్సు వంచి వందనాలు తెలియజేస్తున్నానన్నారు.డబ్బులు పంచి గెలవాలని చూసిన కాంగ్రెస్ అభ్యర్థి చెంప చెళ్లుమన్పించారన్నారు. నోట్లు పంచిన వారిని వదిలిపెట్టబోమని, గూగుల్ పే వివరాల లెక్కలు తీస్తున్నామన్నారు.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇది నాలుగో విజయని, 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలతో పాటు నిన్న టీచర్స్ ఎమ్మెల్సీ, ఇయాళ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీటు సాధించామన్నారు.వాళ్లు డబ్బు సంచులను నమ్ముకున్నారని, మేం ఓటర్లను నమ్ముకున్నామన్నారు. నోట్ల సంచులు ఓడిపోయాయని, ఓటర్లే గెలిచారన్నారు.ఈవీఎంలను మేనేజ్ చేసి బీజేపీ గెలుస్తుందని పదేపదే దుష్ప్రచారం చేసిన రాహుల్ గాంధీకి నేను సవాల్ విసురుతున్నానని, ఈవీఎంల ద్వారా మాత్రమే కాదు ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిర్వహించిన బ్యాలెట్ పేపర్ ద్వారా కూడా బీజేపీయే గెలిచిందన్నారు. దీనికేం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలు చేసినా, డబ్బు సంచులను పంచినా ఓటుకు రూ.5 వేల చొప్పున పంచినా వారి కుట్రలు ఫలించలేదన్నారు.మేం నయాపైసా ఖర్చు చేయలేదని, మా కార్యకర్తలే కష్టం, మోదీ పాలన, అమ్మవారి దయవల్లే ఈరోజే మాకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు.ఇకనైనా కాంగ్రెస్ దిగిరావాలని, రాష్ట్రంలోని 42 అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్లు రాష్ట్ర ప్రభుత్వ పాలనపై వ్యతిరేకత వ్యక్తం చేస్తూ తీర్పు ఇచ్చారన్నారు. వెంటనే 6 గ్యారంటీలను అమలు చేయాలని, అలాగే 2 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు.ఇచ్చిన మాట మేరకు రూ.4 వేల నిరుద్యోగ భ్రుతి ఇవ్వాలని, అట్లాగే ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీని అమలు చేయాలన్నారు. 5 పెండింగ్ డీఏలు, రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్, జీపీఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలి. వీరితోపాటు రైతులకు, మహిళలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలన్నారు.

# ఉమెన్స్ డే వేడుకల ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష !

బుధవారం సచివాలయంలో సీఎం సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మహిళా శక్తి పాలసీని విడుదల చేస్తారని, మహిళా సమాఖ్యలకు అందజేయనున్న బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తారని ఆమె తెలిపారు.అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కల్గకుండా ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాల నుంచి వచ్చే బస్సులకు బైసన్‌పోలో మైదానంలో పార్కింగ్ ఏర్పాటు చేయాలని, పార్కింగ్ ఏరియాల్లో లైటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆదేశించారు.సభకు హాజరయ్యేవారికి సరిపడా తాగునీరు, మజ్జిగ ఏర్పాటు చేయాలన్నారు. తగినన్ని మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని నిరంతరం పారిశుద్ధ్య ఏర్పట్లను పర్యవేక్షించాలని మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కానరాని కార్మికుల ఆచూకీ



- టన్నెల్‌లో తోడిన కొద్దీ పైనుంచి పడుతున్న మట్టి
- 24 గంటలూ రెస్క్యూ టీమ్‌ల సాహస చర్యలు
- సొరంగంలో రోబోటిక్ అధికారుల పరిశీలన
- ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సహాయక చర్యల పురోగతిపై సమీక్ష
- రెండ్రోజుల్లో కొలిక్కి వచ్చే అవకాశం..

రోబోలతో సహాయక చర్యల సాధ్యా సాధ్యాలపై సమీక్ష నిర్వహించారు. రెండ్రోజులుగా సొరంగం దగ్గర మంత్రులు కనిపించడం లేదు. మరోవైపు కార్మికుల ఆచూకీ తెలియక తల్లిదండ్రులు, భార్యాపిల్లలు కన్నీరు మున్నీరవుతున్నారు.

బుధవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌లో సహాయక చర్యలను సమీక్షించేందుకు డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సహాయక బృందాల పనులను విభాగాల వారీగా విశ్లేషించారు. బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ కల్నల్ పరీక్షిత్ మెహర టన్నెల్ బోరింగ్ మెషిన్ నమూనాతో అధికారులకు టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు. సహాయక బృందాలు నిరంతరం శ్రమిస్తూ టన్నెల్ బోరింగ్ మిషన్ చివరి భాగంలోని శిథిలాలను తొలగిస్తున్నాయని, గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ గుర్తించిన సర్ఫేస్ డిస్టర్బెన్స్ ప్రాంతాలలో మట్టితీత పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ఎడమవైపు నుంచి వాటర్ జెట్‌ల ద్వారా బురదను తొలగించే పనులు ముమ్మరంగా జరుగుతున్నా యని తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొంటున్న సహాయక బందాలతోపాటు ఢిల్లీ నుంచి వచ్చిన నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ప్రతినిధుల బృందం, రోబోటిక్ సేవల కోసం హైదరాబాద్‌కు చెందిన ఎన్వీ రోబోటిక్స్ ప్రతినిధుల బృందం టన్నెల్లోకి వెళ్లినట్టు తెలిపారు. టన్నెల్ బోరింగ్ మిషన్‌పై పేరుకుపోయిన మట్టిని తొలగించేం దుకు వాటర్ జెట్‌లను ఉపయోగించుకున్నట్టు.. వాటి పని తీరును అధికారులకు డెమో ద్వారా వివరించారు. కన్వేయర్ బెల్టును పునరుద్ధరిం చామని దానికి సంబంధించిన కమీషనింగ్ పని పూర్తి చేస్తున్నట్టు.. ఆటంకాలను అధిగమిస్తూ సహాయక చర్య లను వేగవంతం చేసినట్టు వివరించారు. టన్నెల్ లోపల వెంటిలేషన్, లైటింగ్ సదుపాయాలను ముందుకు పొడిగించినట్టు తెలిపారు. ముఖ్యంగా అంతర్జాతీయ సాంకేతిక వనరులను ఉపయోగించి కార్మికులను వెలికి తీసే ప్రయత్నం చేస్తున్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణ మాత్రం ఘటనా స్థలానికి వచ్చి పర్యవేక్షిస్తున్నారు.

ఈ సమావేశంలో ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా, ఎన్డీఆర్ఎఫ్ అధికారి ప్రసన్న, హైడ్రా, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఎస్డీఆర్ఎఫ్ అధికారి, ఫైర్ సర్వీసెస్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా లక్నో డైరెక్టర్ అయోధ్య ప్రసాద్ తప్లియాల్, హైదరాబాద్ డైరెక్టర్ శైలేంద్ర కుమార్, దక్షిణ మధ్య రైల్వే డివిజన్ మెకానికల్ ఇంజినీర్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యుల రోదన..

సొరంగంలో ఇరుక్కున్న కార్మికుల కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారింది. రోజులు గడిచిన కొద్దీ వారి ఆచూకీ తెలియక విలవిల్లాడుతున్నాయి. మాకు తిండి అవసరం లేదు.. మా బిడ్డలను చూపించాలని వేడుకుంటున్నారు. అధికారులు ఎంత వారించే ప్రయత్నం చేసినా వారు వినడం లేదు.

రెండ్రోజుల్లో సమస్య కొలిక్కి..

కన్వేయర్ బెల్టు సరిగ్గా పని చేస్తే రెండ్రోజుల్లో మట్టిని పూర్తిగా తొలగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. టీబీఎం మిషన్ చివరి వరకు మట్టిని తొలగిస్తే కార్మికుల ఆచూకీ కనిపించే అవకాశం ఉంది. ఇప్పటికే జీపీఆర్ స్కాన్ ద్వారా గుర్తించిన ఆనవాళ్ల వద్ద అతి కష్టం మీద మట్టిని తొలగించి ఆ ప్రాంతాలకు రెస్క్యూ టీమ్‌లు చేరుకున్నాయి. సొరంగం అంతా మట్టిని తొలగించడమేగాక టీబీఎం మిషన్ కింది భాగాన గ్యాస్ కటింగ్‌తో ముక్కలు చేస్తే తప్ప కార్మికుల ఆచూకీ గుర్తించడం కష్టమని తెలుస్తోంది.

# బోర్డు తిప్పేసిన వెల్‌విజన్ ఇన్ ఫ్రా

## అధిక వడ్డీల పేరిట రూ.14 కోట్ల కుచ్చుటోపి




అక్షర విజేత, హైదరాబాద్:

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో మరో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. అధిక వడ్డీ ఆశ చూపిన వెల్ విజన్ ఇన్ ఫ్రా కంపెనీ రూ.14 కోట్లు వసూలు చేసి బోర్డు తిప్పేసింది. వివరాల్లోకి వెళితే.. వెల్‌విజన్ ఇన్‌ఫ్రా కంపెనీ.. పెట్టిన పెట్టుబడికి ప్రతి నెల ఫ్రిడ్జ్, టీవీలు బోనస్‌గా ఇస్తామని కస్టమర్లను ఆకర్షించింది. రూ.లక్షకు టీవీ, రూ.2 లక్షలకు వాషింగ్ మిషన్, రూ.3 లక్షలకు ఫ్రిడ్జ్ బోనస్‌గా ఇస్తామని చెప్పి నమ్మబలికింది.ఇలా కస్టమర్ల నుంచి ఏకంగా రూ.14 కోట్లు ముట్టిన తర్వాత బోర్డు తిప్పేసింది. ఈ నేపథ్యంలో మోసపోయామని గ్రహించిన బాధితులు కూకట్‌పల్లి పోలీసులను ఆశ్రయించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు వెల్‌విజన్ చైర్మన్ కందుల శ్రీనివాస్‌ను అరెస్ట్ చేశారు. పెట్టుబడుల పేరిట 3 స్కీమ్‌లతో భారీగా ఇన్వెస్ట్‌మెంట్లు పెట్టించుకుని.. మొదటి స్కీంలో లక్షకు రెండు లక్షలు ఇస్తామంటూ నమ్మించి మోసానికి పాల్పడ్డారని పోలీసుల విచారణతో తేలింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# పార్టీ నేతలు మూడు కేటగిరీలుగా..



అక్షర విజేత, హైదరాబాద్:

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. మీనాక్షి నటరాజన్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా వచ్చినప్పటి నుండి హస్తం పార్టీ రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. తాజాగా మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ నేతలను మూడు గ్రూపులుగా విభజించి సంచలన నిర్ణయం తీసుకున్నారు.

మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్నవారు ఒక గ్రూప్. ఎన్నికలకు ముందు ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని రెండో గ్రూపుగా, అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలో చేరిన వారిని మూడో గ్రూపుగా విభజించారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల భర్తీలో ఈ కేటగిరీల వారీగా ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

# సమగ్ర విచారణ జరిపించాలి



- దోషులను కఠినంగా శిక్షించాలి
- ఒక్కో కార్మికుని కుటుంబానికి రూ.కోటి పరిహారమివ్వాలి
- ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటనపై సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

అక్షర విజేత, హైదరాబాద్:

రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌పై సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలనీ, ఒక్కో కార్మికుని కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు. అదే సమయంలో బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ప్రమాదంలో గాయపడిన కార్మికులకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. 1979 అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం ప్రకారం కార్మికుల పేర్లు రిజిస్ట్రర్ చేయడం, చట్టబద్ధ హక్కులు పీఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనాలు అమలు చేయని కాంట్రాక్టర్లు, ఏజెంట్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని కార్మిక శాఖ సంక్షేమ భవన్ ఎదుట భవన, ఇతర నిర్మాణ కార్మిక ఫెడరేషన్(సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డీసీఎల్ అడ్మిన్ ఎం.శీలమ్మకు వినతిపత్రాన్ని సమర్పించారు.ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ఉత్తరప్రదేశ్, పంజాబ్, జార?ండ్, జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులతో పనులు చేయిస్తున్న సందర్భంలో ఒక్కసారిగా నీటితో కూడిన మట్టి దిమ్మెలు పడి ఎనిమిది మంది గల్లంతైన విషయాన్ని గుర్తుచేశారు. ఘటన జరిగి పది రోజులు పూర్తయినా నేటికీ వారి ఆచూకీ కనిపెట్టకపోవడం బాధ్యతారాహిత్యమే అవుతుందని తెలిపారు. పనులు చేయించడంలో సరైన పర్యవేక్షణ, రక్షణ చర్యలు తీసుకోకపోవడమే ఈ ప్రమాదానికి కారణమని చెప్పారు. గల్లంతైన కార్మికులు బతికున్నారా? చనిపోయారా? అని టన్నెల్ బయట నిద్రాహారాలు మాని వారి కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు వర్ణనాతీతమన్నారు. రాష్ట్ర మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి కార్మికుల కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చి ఆదుకుంటామని చెప్పడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఈ ఘటనకు బాధ్యులైన దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆగిపోయిన పనులను ప్రారంభించే ముందు అన్ని విభాగాల అధికారులను సంప్రదించి అంతర్జాతీయ సాంకేతికతను ఉపయోగించాలనీ, కార్మికుల ప్రాణాలకు ప్రమాదం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, మిగిలిన 14 కిలోమీటర్ల సొరంగ మార్గాన్ని పూర్తిచేయాలని సూచించారు. పని ప్రదేశంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి ఘటనకు కారణమైన కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూపాల్‌తో పాటు బీసీడబ్ల్యూయూ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వంగూరు రాములు, అధ్యక్షులు ఎం.రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి ఆర్.కోటంరాజు కార్యదర్శి జె.వెంకన్న, ఉపాధ్యక్షులు ఎ.రాజు, కె.జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం





అక్షర విజేత కృష్ణ

జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల గుడెబల్లూరు లో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి బోధన చేపట్టారు. బోధనోపకరణాలు ప్రత్యేక దుస్తులు అలంకరణ తో ఉపాధ్యాయులుగా మారి బోధన చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గణేష్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి బోధన చేయడం ద్వారా ఉపాధ్యాయుల వృత్తి పట్ల గౌరవం తెలుస్తుందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి నిజాముద్దీన్, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు జనార్దన్ రెడ్డి మండల నాయకులు శేఖర్, అజయ్, శివరాజు సందర్శించి విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ కే. మహేశ్వరి,అడిషనల్ కలెక్టర్ గా బి.తిరుమలేష్,డీఈవోగా నవీన్, డిప్యూటీ డిఇఓ గా పల్లె మల్లికార్జున్,మండల విద్యాధికారిగా వి. మహేశ్వరి జిహెచ్ఎం గా భాగ్య తోపాటు 35 మంది విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి బోధన చేశారు. అనంతరం ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల జిహెచ్ఎం గణేష్ ఉపాధ్యాయులు తిరుమల రావు, అర్జున్,చంద్రశేఖర్, రాజన్న,శ్రీనివాసులు,ఆనంద, నర్మదమ్మ,లక్ష్మి,భాగ్య, రవి విద్యార్థులు పాల్గొన్నారు

# రంగనాయక సాగర్ ప్రాజెక్టును సందర్శించిన మాజి మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు





అక్షర విజేత సిద్ధిపేట

హరీష్ రావు మాట్లాడుతు సిద్దిపేట నియోజక వర్గంలో 50 వేల ఎకరాల్లో పంట సాగు అవుతుంది.పంట చేతికొచ్చే సమయానికి నీళ్లు లేకపోతే రైతులు ఇబ్బంది పడతారని విజ్ఞప్తి చేయగా,అనంతసాగర్ నుండి 1 టిఎంసి నీళ్లను రంగనాయక సాగర్‌కు పంపినందుకు ఉత్తమ్ రెడ్డి కి ధన్యవాదాలునా కోరిక మేరకు ఒక్క టిఎంసి నీటిని ఉత్తమ్ కుమార్ రెడ్డి విడుదల చేసారు. గత ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచి పెట్టాలని చూస్తుంది. ప్రజలకు నష్టం చేయకూడదు.ఎస్సారెస్పీ స్టేజ్ 2 లో తుంగతుర్తి,కోదాడ,సూర్యాపేట,భూపాలపల్లి ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయి. గతం లో ఎస్సారెస్పీ నీరు తగ్గినప్పటికీ, కాళేశ్వరం ద్వారా రెండు పంటలకు సాగునీరును అందించాం.కాళేశ్వరంలో 15 రిజర్వాయర్లు బాగున్నాయి, 203 కిలోమీటర్ల టన్నెల్లు బాగున్నాయి, 19 సబ్ స్టేషన్లు బాగున్నాయి, 21 హౌసులు బాగున్నాయి, ప్రెజర్ మైన్లు బాగున్నాయి.1530 కిలోమీటర్ల గ్రావిటి కెనాల్ ఫైవన్ని బాగున్నాయ్ మేడిగడ్డలో ఏడు బ్లాకులు ఉంటే, అందులో ఒక్క బ్లాక్‌లో ఒక్క పిల్లర్ మాత్రమే కుంగిపోయింది. కానీ గోరంతను కొండంత చేసి బిఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం చేశారు. అధికారంలోకి వచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు అయింది. ఈ 15 నెలల్లో మేడిగడ్డలో పొంగిన పిల్లర్లను బాగు చేసే తీరిక ప్రభుత్వానికి లేదు.నేడు గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.ఆ నీళ్లను లిఫ్ట్ చేసి లక్షల ఎకరాల పంటను కాపాడే అవకాశం ఉంది. కెసిఆర్ మీద కోపంతోన. బి ఆర్ఎస్ మీద కోపంతో నే, తెలంగాణ రైతులకు అన్యాయం చేయకూడదని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ ప్రాంతంలో 500-1000 ఫీట్ల బోర్లు వేసినా నీళ్లు వచ్చే పరిస్థితి ఉండేది కాదు. ఈరోజు రంగనాయక సాగర్ కింద, అనంతగిరి కింద, మల్లన్న సాగర్ కింద పండే పంట కాళేశ్వరం పంట కాదా కళ్లు ఉండి కల్లు లేని కబోధుల్ల చెవులు ఉండి చెవిటివాళ్లలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుంది.

పెండింగులో ఉన్న పంట కాలువల పనులు పూర్తి చేయాలి కాళేశ్వరం కుంగింది అన్నవారికి, ఈ నీళ్లు ఎక్కడి నుంచి వచ్చాయి. రైతులతో పాటు మత్స్య సంపద కూడా పెరిగి, మత్స్యకారుల కు ఆదాయం వస్తుంది. అన్ని వర్గాలకు మంచిచేసే ఇలాంటి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయకూడదు. కాళేశ్వరం తెలంగాణకి వరప్రదయిని. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కండ్లు తెరవండి.లేదంటే చరిత్ర మిమ్ములను క్షమించదు.

## ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధన గురించి కౌన్సెలింగ్ నిర్వహించిన సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్





అక్షర విజేత సిద్ధిపేట

సిద్దిపేట పట్టణం ఓల్డ్ బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లతో సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ మాట్లాడుతూ పార్కింగ్ స్థలంలో ఆటోలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా ఆటోలు పార్కు చేయవద్దని సూచించారు. ఆటో డ్రైవర్ క్రమశిక్షణతో ఆటోలు నడపాలని తెలిపారు. ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. ఇతర వాహనదారులకు మరియు పాదాచారులకు ఇబ్బంది కలగకుండా ఆటోలు పార్కు చేసుకోవాలని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు వాహనాలకు సంబంధించిన పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్,తప్పకుండా కలిగి ఉండాలని తెలిపారు. రాంగ్ సైడ్ ఆటో డ్రైవింగ్ చేయవద్దని తెలిపారు. సెల్ఫోన్ మాట్లాడుతూ ఆటోలు నడపవద్దని సూచించారు. ఆటోలలో పెద్దపెద్ద సౌండ్ బాక్సులు పెట్టవద్దని తెలిపారు. కెపాసిటీకి మించి అటోలో ప్రయాణికులను ఎక్కించుకోవద్దని తెలిపారు.ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 20 ఆటోలకు ఎంవి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ మరియు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాలు గురించి అవగాహన కార్యక్రమం



అక్షర విజేత సిద్ధిపేట

త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ, సైబర్ నేరాల పట్ల మీరు మరియు మీ తల్లిదండ్రులను కూడా అప్రమత్తంగా ఉంచాలని సూచించారు. జరుగుతున్న సైబర్ నేరాల గురించి మీ తల్లిదండ్రులకు తెలియపరచాలని సూచించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. గంజాయి ఇతర మత్తుపదార్థాల వలన కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు. చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని తెలిపారు. తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి మీ గోల్ ను రీచ్ కావాలని తెలిపారు.మహిళల పిల్లల పై జరుగుతున్న ఒక్సో కేసుల గురించి వివరించారు. మాయ మాటలు చెప్పే వారి మాటలు నమ్మవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ సోనాజ్ సుల్తానా,మరియు ఉపాధ్యాయులు, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దమ్మ దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు

**పెద్దమ్మ దయతో అన్నింటా శుభం జరగాలి**

**పెద్ద లింగారెడ్డి పల్లి గ్రామంలోని పెద్దమ్మ దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొని 50వేలు అందజేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



అక్షర విజేత సిద్ధిపేట

సిద్దిపేట నియోజకవర్గం సిద్దిపేట రూరల్ పెద్ద లింగారెడ్డి పల్లి గ్రామం లో జరిగిన శ్రీ పెద్దమ్మ వార్షికోత్సవం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మ వారిని దర్శించుకొని అమ్మ దయతో అన్నింటా శుభం చేకూరాలని ప్రార్థించారు. ఈ ప్రాంతం కాళేశ్వరం జలాలతో సస్యాశ్యామలం అవుతుందన్నారు.. అమ్మవారి దీవెనతో ప్రజలందరు సుభిక్షంగా ఉండాలన్నారు.. ఈ సందర్భంగా దేవాలయ వార్షికోత్సవం కు తన వంతు గా 50వేల ఆర్థిక సహాయాన్ని ముదిరాజ్ కుల సంఘ పెద్దలకు అందజేశారు.



## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ,ఐపిఎస్

**ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు**

**పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ -2023 అమలు**



అక్షర విజేత సిద్ధిపేట

సిద్దిపేట పట్టణంలో ఉన్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలు ఎన్సాన్ పల్లి తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్,%ఙ% జూనియర్ కాలేజ్, బాయ్స్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, మరియు తదితర పరీక్ష కేంద్రాలను పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు.పరీక్షలు జరిగే సమయంలో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## శివార్ వెంకటాపూర్‌లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

**విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేళ**



**అక్షర విజేత గజ్వేల్ :**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని శివార్ వెంకటాపూర్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు విద్యా బోధనలు చేశారు. శివార్ వెంకటాపూర్ లో స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే.శంకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఈ రోజు నుండి మీ జీవిత లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యాన్ని సాధించే వరకు నిరంతరం శ్రమిస్తే తప్పకుండా విజయాన్ని అందుకోగలరు అని సూచించారు. అలాగే తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తోటి విద్యను అభ్యసించాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు . స్వయం పరిపాలన దినోత్సవం లో భాగంగా కలెక్టర్గా సి.హెచ్ .ఇందు డీఈవోగా అజయ్. ఎంఈఓ గా సి.హెచ్. కనక లక్ష్మి ప్రధానోపాధ్యాయురాలుగా సిహెచ్ . దీపిక ఉపాధ్యాయులుగా కారుణ్య, వర్షిని,ఝాన్సీ, మైథిలి, శ్రావణి, కావ్య, మనోజు, కార్తీక్, విష్ణువర్ధన్ పి ఈ టి అనిల్ అభిలాష్,ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కొత్త నరసింహారెడ్డి,తుమ్మ కుమార్, మధు,ముత్తయ్య ,సృజన,పద్మజ, రమ్య ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా పూజల హరికృష్ణ కి ఆహ్వానం



**అక్షర విజేత సిద్ధిపేట**

బుధవారం రోజు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం లో ఈ నెల 8 నుండి 12 వ రోజు వరకు జరుగుతున్న పాత వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథి గా రావాలని కోరుతూ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ ని ఆహ్వానించిన పాత వెంకటరశ్వర స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ మంకాల నవీన్, కమిటీ సభ్యులు చింత రాజేంద్ర ప్రసాద్, పుల్లూరి శివ, సఖిలం రవి, మురం శెట్టి సంతోష్, మంకాల సంతోష్, వీరేశం, తదితరులు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, దాస అంజన్న, డీసీసీ ప్రధాన కార్యదర్శి షాబుద్దీన్,డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు

## తబితకు అవసరమైన వైద్య సహాయం అందించాలి

**గాయపడిన విద్యార్థిని తబితను పరామర్శించిన అసెంబ్లీ స్పీకర్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్తగడి సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో ఆత్మహత్య ప్రయత్నం చేసి గాయపడిన విద్యార్థిని తబితను తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి,వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం పరామర్శించారు.సంఘటన పూర్వ వివరాలను తెలుసుకున్న స్పీకర్ ప్రసాద్ కుమార్ విద్యార్థినికి ధైర్యం తెలపడంతో పాటు,విచారణ చేయించి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.సంఘటన జరిగిన రోజు వెంటనే స్థానిక నాయకులను కొత్తగడి సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వద్దకు పంపి గాయపడిన విద్యార్థిని తబితకు అవసరమైన వైద్య సహాయం అందించాల్సిందిగా స్పీకర్ ప్రసాద్ కుమార్ ఆదేశాలు జారీ చేయడంతో పాటుగా విద్యార్థిని తబితతో స్వయంగా ఫోన్లో మాట్లాడారు. తబితకు ధైర్యాన్నివ్వడమే కాకుండా మంచిగా చదువుకోవాలని సూచించారు.

## ఆదిపరాశక్తి పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**పెద్దలింగారెడ్డిపల్లి పెద్దమ్మ తల్లి 5వ వార్షికోత్సవంలో పాల్గొన్న పూజల హరికృష్ణ**

**సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజ హరీ కృష్ణ**



**అక్షర విజేత సిద్ధిపేట**

సిద్దిపేట జిల్లా సిద్దిపేట రూరల్ మండలం పెద్దాలింగారెడ్డి పల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి 5 వ వార్షికోత్సవ మహోత్సవంలో భాగంగా బుధవారం రోజు పెద్దమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన పూజల హరికృష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభం చేకూర్చాలని ఆ తల్లి ఆశీస్సులతోఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరినట్టు తెలిపారు. పెద్దమ్మతల్లి వార్షికోత్సవంకి వచ్చిన హరికృష్ణ ను సంఘం పెద్దలు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు, ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, డీసీసీ అధికార ప్రతి నిది ముత్యాల బుచ్చిరెడ్డి, డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి,పూజల గోపిక్రిష్ణ, కేమ్మ సారం రాజేష్ ఖన్నా, అజమాత్, జనార్దన్ రెడ్డి,కాంగ్రెస్ మండల నాయకులు గుర్రం అంజి రెడ్డి, రాములు,కోదాది రమేశ్,గడ్డం రాజిరెడ్డి,దుర్గం రాజు,జంగిటి రామస్వామి, భాస్కర్,బలరెడ్డి,గుమ్మడి ఏళ్ళం,గర్య రఘు,సాయి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు,



## ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షల కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ఎం.మను చౌదరి





**అక్షర విజేత సిద్ధిపేట**

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మొదటి పేపర్ పరీక్ష సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రగతి జూనియర్ కాలేజ్, న్యూ జనరేషన్ జూనియర్ కాలేజ్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. ఏ పరీక్ష కేంద్రాల్లో ఎంతమంది విద్యార్థులు గైర్హాజరైనారు,సమయానికి పరీక్ష కేంద్రానికి పరీక్ష క్వశ్చన్ పేపర్లు చేరుకున్నాయా, పరీక్ష కేంద్రాల్లో ఇంకేమైనా వసతులు




అవసరమో తెలుసుకొని విద్యార్థులు పరీక్ష ప్రశాంతంగా మరియు సౌకర్యవంతంగా రాసేందుకు గాలి, వెలుతురు సరిగా ఉండేలా చూడాలన్నారు.అలాగే అంద దివ్యాంగులు ప్రత్యేక సహాయకుల ద్వారా పరీక్ష రాసేందుకు ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్లకు సూచించారు. ఎండలు అధికంగా ఉన్నందున ప్రతి పరీక్ష కేంద్రం వద్ద చల్లని త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు.కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ రెడ్డి ఉన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల

**ప్రాథమిక పాఠశాల జగదేవపూర్ లో ఘనంగా స్వయంపాలన దినోత్సవం**




**అక్షర విజేత గజ్వేల్:**

విద్యార్థులు ఉపాధ్యాయులై బుధవారం రోజు పాఠశాలలో బోధననునిర్వహించారు.విద్యార్థుల జీవితాలలో ఎంతో ఆసక్తికరమైన రోజుగా స్వయం పాలన దినోత్సవం జరుపుకున్నారు.జిల్లా కలెక్టర్ గా రాహుల్,ప్రధానోపాధ్యాయులు గా వర్షిని,డీఈవోగా ఫర్హాన్,ఎంఈఓ గా రాజేష్,వైస్ ప్రిన్సిపల్ గా ఉమైర్,పిఈటి గా రక్షిత,సుహానా ఉపాధ్యాయ ఉపాధ్యాయులుగా 20 మంది వారి వారి తరగతి గదులలో బోధనను సాగించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.శ్యాంసుందర్ రావు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు షకేరా బేగం,పృథ్వి,రాజేశ్వరి,కవితమాధవి,సునీత తదితరులు పాల్గొన్నారు.

## జగదేవపూర్ ప్రాథమిక పాఠశాలకు వాటర్ ప్లాంట్ బహూకరణ

**- వేసవికాలంలో దాహార్తి తీర్చినందుకు హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు**

**అక్షర విజేత గజ్వేల్ :**

సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల దాహార్తి తీర్చేందుకు ముందుకు వచ్చి గొప్ప ఉదార భావాన్ని చాటుకున్నారు.హెచ్ఎం శ్యాంసుందర్ రావు,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శివలక్ష్మి,గ్రామ నాయకులు ఇంద్రసేనారెడ్డి ముందుకు వచ్చి మినరల్ వాటర్ ప్లాంట్ బహుకరణ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి ఎంఈఓ మాధవ రెడ్డి,సిఆర్ సి హెచ్ఎం సైదులు,ఇటిక్యాల హెచ్ఎం ఎన్.శంకర్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వేసవికాలంలో ఇబ్బందులు పడకుండా వారి దాహార్తి తీర్చడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు షకేరా బేగం,పృథ్వి రాజేశ్వరి,కవిత,మాధవి,సునీత,ఐఈఆర్పి కరుణాకర్, బాలయ్య నరసింహులు గోవర్ధన్,సీఆర్పీలు దయానంద్,రమణ,అరుంధతి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# చంద్రబాబు సమన్యాయం,రెండు కళ్ల సిద్ధాంతం వట్టి మాటలే

**నాడు ప్రాజెక్టులను అడ్డుకున్నడు, నేడు నీటిని అక్రమంగా తరలించే యత్నం చేస్తున్నడు**

**తెలంగాణకు అన్యాయం చేయడంలో చంద్రబాబైనా, జగన్ అయినా ఇద్దరిదీ ఒకే బాట**

**చోద్యం చూస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**తెలంగాణ నీటి హక్కుల కోసం ఎప్పటికీ పోరాటం చేసేది బీఆర్ఎస్ నే**

అక్షర విజేత సిద్ధిపేట

సిద్దిపేటలో నిర్వహించిన వీడియో సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను.కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకించలేదని .సముద్రంలో కలిసే నీటిని తీసుకువెళ్తున్నాని, తెలంగాణ ఏపీ రెండు కళ్ల లాంటివని, రెండు రాష్ట్రాలకు సమన్యాయం జరగాలని కోరుకుంటున్నాన ని అన్నారు.పూర్తిగా సత్య దూరమైన వాస్తవాలను ఆయన మంగళవారం రోజు మాట్లాడారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనం వల్ల, నిర్లక్ష్యం వల్ల కేంద్రంలో ఉన్న బిజేపీ పక్ష పాత దోరణి వల్ల తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతున్నది.

రేవంత్ రెడ్డికి కేంద్రాన్ని ఎదిరించే దైర్యం లేదు,చంద్రబాబును ప్రశ్నించే దమ్ము లేదు ఢిల్లీని చూస్తే రేవంత్ కు భయం, బాబు పట్ల గురు దక్షిణ దీంతో రాష్ట్రానికి. తీవ్ర అన్యాయం జరుగుతున్నది మీకు రెండు రాష్ట్రాలు రెండు కళ్లు అయితే, నాగార్జున సాగర్ ఎడమ కాల్వను ఎండబెట్టి, సాగర్ కుడి కాల్వ నుంచి నిండుగా నీళ్లు తీసుకుపోతున్నావు. ఇదేనా

సమన్యాయం.కృష్ణా జలాల్లో ఏపీకి తాత్కాలికంగా కేటాయించిన వాటా ప్రకారం 512 టీఎంసీలు రావాలి.

కానీ మీరు 655 టీఎంసీల నీరు వాడారు తెలంగాణకు 343 టీఎంసీ రావాలి. కాని తెలంగాణకు 220 వచ్చింది ఢిల్లీలో ఉన్న మీ పలుకుబడి ఉపయోగించి బిజేపీ,చంద్రబాబు తెలంగాణ నోరు కొట్టారు.నాగార్జున సాగర్, శ్రీశైలం నుంచి రోజుకు రెండు టీఎంసీలు తీసుకుపోతున్నరు.తెలంగాణకు సాగు నీరు, తాగు నీరు లేకుండా చేస్తున్నారు.హైద్రాబాద్ తాగు నీరు, ఎడమ కాల్వ కింద పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది మీరు దత్తత తీసుకున్న మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన కల్వకుర్తి, నెట్టంపాడు, కోయిల్ సాగర్, బీమా కింద కూడా పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది సమన్యాయం మాటల్లో ఉంది, చేతల్లో ఆంధ్రకు మాత్రమే ఉంది. తెలంగాణ విషయంలో మీది పక్షపాత దోరణి కృష్ణా జలాల్లో అన్యాయంగా నీళ్లు తీసుకుపోయి తెలంగాణకు అన్యాయం చేసింది.

మీరు కాదా గోదావరి బనకచర్ల ప్రాజెక్టు ద్వారా సముద్రంలో కలిసే నీళ్ళు తీసుకుపోతే తప్పేంటి అంటున్నారు.కృష్ణా నది విషయంలో నూ అదే జరిగింది. పెన్నా బేసిన్ లో ప్రాజెక్టులు కట్టి నదీ పరివాహక ప్రాంతం బయట కృష్ణా జలాలు వాడుతున్నారు.ఉమ్మడి రాష్ట్రంలో ఆ



ప్రాంతంలో ప్రాజెక్టులు కట్టి తెలంగాణ నోరు కొట్టారు.అత్యధిక ప్రాంతం తెలంగాణలో పారితే, ఎక్కువ వాటా లేకుండా అన్యాయం చేసారు.అందుకే తెలంగాణ ఉద్యమం పుట్టింది.గోదావరి జాలలవిషయంలోనూ అదే పని చేస్తున్నరు.బనకచర్ల ద్వారా 200 టీఎంసీలను గోదావరి నుంచి పెన్నా బేసిన్ కు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.బచావత్ ట్రిబ్యునల్ గోదావరి లో 1480 టీఎంసీలను ఉమ్మడి ఏపీకి కేటాయించింది.అప్పటి ప్రభుత్వ జీవోల ప్రకారమే 968 టీఎంసీ తెలంగాణకు కేటాయించారు.కానీ వాడకంలో ఎప్పుడూ 200 టీఎంసీలు దాటలేదు.అందుకే కేసీఆర్ సీఎం అయ్యాక గోదావరి నదిని సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో 240 టీఎంసీలతో కాళేశ్వరం ప్రాజెక్టును, 47 టీఎంసీలతో సమ్మక్క సాగర్, 65 టీంఎంసీలతో సమ్మక్క సాగర్ ను, 12 టీఎంసీలతో వార్ధా ప్రాజెక్టుకు రూపకల్పన చేసారు.కానీ చంద్రబాబు సీఎం కాగానే ఒక్కో ప్రాజెక్టు డీపీఆర్ లు వాపస్ వస్తున్నాయి.కేసీఆర్ శక్తి యుక్తులతో కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని అనుమతులు సాధించారు. సీతమ్మ సాగర్, సమ్మక్క సాగర్,వార్ధా, కాళేశ్వరం మూడో టీఎంసీలకు అన్ని అనుమతులు సాధించి చివరి స్టేజీలో ఉంది.ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం, చంద్రబాబు తన పలుకుబడి కేంద్రంలో ఉపయోగించి డీపీఆర్ లు వాపస్ వచ్చేలా చేసిండు.రేవంత్ రెడ్డికి బిజేపిని ప్రశ్నించే తెగువ లేదు, తెలివి లేదు.ఢిల్లీలో రేవంత్ రెడ్డిని జర్నలిస్టులు ప్రశ్నలు అడిగితే అవగాహన లేక ఐ యామ్ నాట్ రైట్ ద పర్సన్ అని పక్కకు తప్పుకున్నడు.ఈయన చంద్రబాబును ఎదురించి చంద్రబాబును ప్రాజెక్టులు సాధిస్తారా,అక్రమ ప్రాజెక్టులను ఆపగలుగుతారా చంద్రబాబు దగ్గర పని చేసిన వారిని తెలంగాణ నీటి పారుదల శాఖ సలహాదారులుగా నియమించాడు.

తెలంగాణకు ఎలా న్యాయం జరుగుతుంది.కాళేశ్వరం మంచి ది అన్నరు. కనీసం ఒక మాట నిజం చెప్పారు. కానీ, నేను కాళేశ్వరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేయలేదు అన్నడు.13. తారీకు 06. నెల 2018 నాడు చంద్రబాబు కేంద్రానికి రాసిన లేఖను విడుదల చేస్తున్నా.కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వడం పట్ల తీవ్రమైన విచారం వ్యక్తం చేస్తున్నామని లేఖలో పేర్కొన్నారు.కానీ కాళేశ్వరంఅడ్డుకోలేదు అని మాట్లాడారు. బనకచర్ల ద్వారా 200 టీఎంసీలు తీసుకుపోయే ప్రయత్నం చేస్తున్నారు.ఒక్క కాళేశ్వరమే కాదు, వారు దత్తత తీసుకున్న పాలమూరు జిల్లాలో కల్వకుర్తి నీటి కేటాయింపులు పెంచితే దాన్ని వ్యతిరేకిస్తూ లేఖ రాసారు, పాలమూరు ఎత్తి పోతల,డిండి ఎత్తిపోతల పథకాలను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసారు.శాంపిల్ గా కొన్ని విడుదల చేస్తున్నాం.ఇంకా పదుల సంఖ్యలో చంద్రబాబు, ఆయన ప్రభుత్వం రాసిన లేఖలు ఉన్నయి.మీరేమో ఎలాంటి అనుమతులు లేకుండా బనకచర్ల ద్వారా నీళ్ల తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తారు.కానీ తెలంగాణలో రాష్ట్ర విభజన కంటే ముందే ప్రారంభమైన పాత ప్రాజెక్టులైన పాలమూరు, డిండి, కాళేశ్వరం ప్రాజెక్టులను వ్యతిరేకిస్తారు.పాత ప్రాజెక్టులను వ్యతిరేకిస్తారు, మీరు మాత్రం కొత్త ప్రాజెక్టులకు ఎవని అనుమతి లేదు,ఢిల్లీలో నాకు అధికారం ఉందని దంచుకు పోతా అంటున్నరు. ఇది సమన్యాయం ఎట్లా అయితది.ఇది రెండు కళ్ల సిద్ధాంతం ఎట్ల అయితది. కాళేశ్వరం అనేది తెలంగాణ లైఫ్ లైన్. 18.25లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, 18.83లక్షల ఎకరాల స్థిరీకరణ.హైద్రాబాద్ సహా, సగం తెలంగాణకు సాగు, తాగు నీరు అందించే ప్రాజెక్టు. దీన్ని వ్యతిరేకించడం అంటే తెలంగాణ ప్రాంతానికి అన్యాయం చేయడం.తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ చంద్రబాబు డజన్ల కొద్ది ఉత్తరాలు రాసిండు బనకచర్ల కోసం ఆనాటివి మర్చిపోయి ఇప్పుడు మాట్లాడితే మేం మర్చిపోం కదా తెలంగాణకు న్యాయం కోసం ఏనాడు చంద్రబాబు మాట్లాడ లేదు, ఏపీ హక్కుల కోసమే మాట్లాడారు తెలంగాణ కు అన్యాయం చేయడంలో చంద్రబాబు,జగన్ లది ఒకే బాట సూటిగా అడుతున్న. గోదావారి 969 టీఎంసీలు నీళ్లు కేటాయించారు కదా ముందు మా నికర జలాల మీద నిర్మిస్తున్న ప్రాజెక్టులను ఆపండి.నికరజలాల వినియోగం కోసం నిర్మిస్తున్న సీతమ్మ సాగర్,సమ్మక్క సాగర్, కాళేశ్వరం మూడో టీఎంసీ, వార్ధా ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ లేఖ రాసారు.నిజంగా తెలంగాణ మీద ప్రేమ నిజం అయితే, రెండు కళ్ల సిద్దాంతం నిజం అయితే, సమన్యాయం నిజమైతై ఈ నాలుగుప్రాజెక్టులు తెలంగాణకు అనుమతి ఇవ్వండి, ఏపీకి అభ్యంతరం లేదు అని కేంద్రానికి ఉత్తరం రాయండి.గోదావరిలో నీళ్లు చాలా ఉన్నవి అంటున్నారు కదా. కేంద్రానికి వెంటనే లేఖ రాయండి.

మీ మాటలు నిజం అయితే ఎందుకు అడ్డుకుంటున్నారు.

మీరు లేఖ రాయాలని డిమాండ్ చేస్తున్నం పాలమూరు జిల్లాలో నిర్మిస్తున్న పాలమూరు, డిండి ఎత్తి పోతల పథకాల కు అభ్యంతరం లేదని కేంద్రానికి లేఖ రాసి మీ సమన్యాయం నిరూపించండి.సమన్యాయం నిజమే అయితే పాలమూరులో వేసిన ఎన్ జి టి కేసు విత్ డ్రా చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. కేసీఆర్ ఎంతో ఆలోచించి 45 టీఎంసీలు పాలమూరు ఎత్తిపోతల కోసం నికర జలాలు కేటాయించి, కేంద్రానికి డీపీఆర్ పంపినం.సిడబ్ల్యుసి మాజీ చైర్మన్ బజాజ్ నేతృత్వంలో కమిటి వేస్తే, చంద్రబాబు కిరికిరి పెట్టి, తన పలుకుబడి ఉపయోగించి ఇవాల్టి వరకు రిపోర్టు బయటికి రానివ్వలేదు. ఆ రిపోర్టు వస్తేపాలమూరుప్రాజెక్టుఆగదు,మీసమన్యాయం. నిజం అయితే ఎందుకు పాలమూరు మీద ఎన్జీటి కేసు వేసారు చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నం.ఢిల్లీ చంద్రబాబు చేతుల్లో ఉంది. పలుకు బడి ఉపయోగించి బడ్జెట్ లో ఏపీకి డబ్బులు తెచ్చుకున్నరు.సమన్యాయం అయితే తెలంగాణకు బడ్జెట్ లో గుండు సున్నా ఎందుకు వచ్చింది రేవంత్ రెడ్డికి చేతకాలేదు, 8 మంది బిజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు చేసిందేం లేదు సమన్యాయం అని చెబుతున్న మీరు ఎందుకు మాట్లాడలేదు.

ఎందుకంటే మీ రెండు కళ్లు ఆంధ్రప్రదేశ్ దిక్కే చూస్తున్నయి వైజాగ్ ఉక్కు ఫ్యాక్టీరిని ప్రైవేటీకరణ చేయకుండ ఆపారు. కేసీఆర్ విశాఖ ఉక్కుకు మద్దతు తెలిపారు. ప్రైవేటీ కరణ చేయొద్దని మాట్లాడారు.మీరు కేంద్రంలో పలుకుబడి ఉపయోగించి విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయకుండా కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ తెచ్చుకున్నరు.మీసమన్యాయం నిజమే అయితే ఆదిలాబాద్ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను తుక్కు కింద అమ్ముతున్నరు. ఎందుకు ఉత్తరం రాయడం లేదు, ఎందుకు మాట్లాడటం లేదు మీ రెండు కళ్లు, సమన్యాయం పెదవుల మీద ఉంది మీకు తెలంగాణ పట్ల ఎలాంటి ప్రేమ లేదు.

ఆదిలాబాద్ సిమెంట్ ప్రైవేటీకరించడం వద్దు అని డిమాండ్ చేయండి పోలవరం వలే, పాలమూరుకు జాతీయ హోదా ఇవ్వాలని డిమాండ్ చేయండి కాంగ్రెస్ ఎంపీలు అడుగరు, బిజేపీ ఎంపీలు ప్రశ్నించరు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ సెమెంట్ ఫ్యాక్టీరిని తుక్కు కింద అమ్మితే చోద్యం చూస్తున్నడు చంద్రబాబుకు బిజేపీ వత్తాసు పలుకుతున్నది, రేవంత్ మాట్లాడడు, ఎంపీలు నోరు మెదపరు.అందుకే తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ గొంతు విప్పాల్సి వస్తున్నది. తెలంగాణకు అన్యాయంబీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదు. ప్రజలను చైతన్యం చేస్తం. బిజేపీ, చంద్రబాబు కుట్రలను తిప్పిగొడుతం. రేవంత్ రెడ్డి చేతగాని తనాన్ని ఎండగడుతం.



# షీ టీమ్స్,సైబర్ నేరాలపై అవగాహన

**ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు**



అక్షర విజేత గరిదేపల్లి

గరిదేపల్లి ఎస్ ఐ చలికంటి నరేష్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల లో షీ టీమ్స్, సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. మహిళా హెడ్ కానిస్టేబుల్ సైదమ్మ మాట్లాడుతు జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్, సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు,గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏ టీ ఎం కార్డ్ వివరాలు,లి ఓటీపీలు వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై193 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై100 కు సమాచారం ఇవ్వాలని తె లిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను %ఇూ% లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు ఎదీ శైలజ గారు,మహిళా కానిస్టేబుల్ రఫీయ బేగం, పోలీస్ సిబ్బంది నాగేష్, ప్రశాంత్ , గోపీ,రాము,అవినాష్, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, క్రిష్ణ, నాగార్జున, చారి, మరియు ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆది..

అక్షర విజేత, కొనరావుపేట / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :



కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన వంకాయల వరలక్ష్మి (సోని) గర్భిణి మహిళ ఇటీవల హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించగా.. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ పరామర్శలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వెంట కోనరావుపేట మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతి రెడ్డీ జగన్మోహన్ రెడ్డి, కోనరావుపేట్ మాజీ ప్యాక్స్ చైర్మన్ లక్ష్మారెడ్డి, ఏఎంసి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కొండాపూర్-వెంకట్రావు పేట్ మాజీ ఎంపీటీసీ పల్లె మంజుల-రవీందర్ రెడ్డి, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ భక్తి భావన కలిగి ఉండాలి

## శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అసెంబ్లీ స్పీకర్







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

ప్రతి ఒక్కరు భక్తి భావన కలిగి ఉండాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం వికారాబాద్ మున్సిపల్ లోని న్యూ గాంధీ గంజ్ లో శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర ఆలయంలో వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ఆలయ ధర్మకర్త అర్ధ.సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చివరిరోజు సహస్ర కళాశాభిషేకం, అలంకారం, శివపార్వతుల కళ్యాణం, పూజ కార్యక్రమనికి విశిష్ట అతిథిగా బ్రహ్మ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు, ముఖ్య అతిథిగా తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం. ప్రసాద్ కుమార్ విచ్చేసి శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మహొత్తర కార్యక్రమంలొ భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ, డిసిసి మేంబర్ కిషన్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, మాజీ జెడ్పిటిసి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి, శివయ్య, కృష్ణ, మనోహర్ గౌడ్, రాజు గౌడ్,ముఖ్య నాయకులు, ఆధ్యాత్మిక సేవా సంఘాలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కీతవారిగూడెం గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని బిఆర్ఎస్ పార్టీ విజ్ఞప్తి

**అక్షర విజేత గరిడేపల్లి**

హుజూర్నగర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి ఏడు మండలాల్లో అతిపెద్ద మండలమైన గరిడేపల్లి సుమారుగా 56వేల జనాభా కలిగి ఉండి 46,832 మంది ఓటర్లు కలిగి 33 గ్రామపంచాయతీలు, 16 ఎంపీటీసీలు కలిగి అతిపెద్ద మండలం గా ఉన్నందున మండల కేంద్రానికి దూరంగా ఉన్న సుమారు 14 గ్రామపంచాయతీలకు కీతవారిగూడెం కేంద్రంగా ఉన్నందున గౌరవ మంత్రివర్యులు భారీ నీటి పారుదలశాఖా మాత్యులు నలమాల ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు 2023 శాసనసభ ఎన్నికల ప్రచారంలో చేసిన వాగ్దానం మేరకు కీతావారిగూడెం గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కీతవారిగూడెం పరిసర గ్రామాలైన కాచవారిగూడెం, కాల్వపల్లి, రాయినిగూడెం, మంగాపురం, కట్టవారిగూడెం, కీతవారిగూడెం, తాళ్ల మల్కాపురం, రేగుల గడ్డ తండా, కొత్తగూడెం, లచ్యాతండ తండా,రంగాపురం,వెలిదండ, కోనాయిగూడెం, సర్వారం మొదలగు గ్రామపంచాయతీలు మరియు ఏడు ఎంపీటీసీలైన కాల్వపల్లి,రాయనిగూడెం, కీతవారిగూడెం, తాళ్ల మల్కాపురం, కొత్తగూడెం, వెలిదండ,సర్వారం, ఎంపీటీసీలుగా కలిగి ఉండి అదేవిధంగా సహకార సంఘాలు రాయినిగూడెం, మరియు వెల్దండలుగా కలిగి ఉండి మరియు మీసేవ బ్యాంకింగ్ సౌకర్యములు పరిసర ప్రాంత ప్రజలకు అన్ని సౌకర్యాలు కలిగి ఉన్న కీతవారిగూడెం గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కీతవారిగూడెం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ గౌరవ మంత్రివర్యులకు పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాము... ఈ కార్యక్రమంలో..మాజీ సర్పంచ్ కీత జ్యోతి రామారావు, గ్రామ శాఖ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు పోలంపల్లి ఆనందబాబు,మండల బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కీతా నాగరాజు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిడమర్తి అంజి, మండల బి ఆర్ ఎస్ పార్టి సోషల్ మీడియా నాయకులు తెలబాటి నరేష్,మాజీ సర్పంచులు కీతా లక్ష్మయ్య, సంకబుడ్డి నరసయ్య, మాజీ ఉపసర్పంచ్ లు గుండు సైదులు, దాసరి వెంకటేశ్వర్లు,మాజీ వార్డ్ మెంబర్లు అమరగాని బక్కయ్య, ముత్తినేని సంజయ్ బాబు, మరియు పార్టీ నాయకులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, కీత శ్రీనివాస్, కీత కోటయ్య, కీతరామయ్య,పోలంపల్లి సైదులు,గూడెపు అమరయ్య, కాట్రేవుల చిన్న సైదులు, చింతమల్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల పై అవగాహనా సదస్సు



**అక్షర విజేత, మోర్తాడ్ :**

మోర్తాడ్ మండలంలోని ధోన్పాల్ గ్రామంలో అధికారుల బృందం గ్రామ ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లపై అవగాహన కల్పించింది. రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాల ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించిన విషయం విధితమే. ఇందులో భాగంగానే దొన్పాల్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మార్కింగ్ లబ్ధిదారులు ఎంపిక తదితర అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీధర్ మండలం ఏ ఈ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు పంచాయతీ కార్యదర్శులు స్వప్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రుద్రంగి పోలీస్ స్టేషన్ నిర్మాణానికి రూ.2 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం...**
**ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**

**అక్షర విజేత, రుద్రంగి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**



రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని రుద్రంగి పోలీస్ స్టేషన్ నిర్మాణానికి 2 కోట్ల 50 లక్షల నిధులను విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రుద్రంగి పోలీస్ స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయవలసిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరగా వారి ఆదేశాల మేరకు, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చొరవతో, డిఐజి, జిల్లా ఎస్పీ సహకారంతో రుద్రంగి పోలీస్ స్టేషన్ నిర్మాణానికి 2 కోట్ల 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగింది. నిధులు మంజూరి చేయడం పట్ల ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# ఎంపీ రఘునందన్ రావు,ఎంపీ ఈటల రాజేందర్‌లకు సుదర్శనచక్ర శిఖర ప్రతిష్ట ఆహ్వాన పత్రిక అందజేత

**– బిజెపి మండల అధ్యక్షులు సాయి రెడ్డి రాంరెడ్డి,ఉపాధ్యక్షులు తాడూరి మహేష్ గౌడ్**



**అక్షర విజేత గజ్వేల్ :**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంలో ఈనెల 7,8,9,10వ తేదీలలో జరిగే వార్షికోత్సవం సందర్భంగా 9వ తేదీన సుదర్శనచక్ర శిఖర ప్రతిష్ట కార్యక్రమం ఆహ్వాన పత్రిక ను మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావుకు,మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ లకు బుధవారం రోజు బిజెపి మర్కూక్ మండల అధ్యక్షులు సాయి రెడ్డి రాంరెడ్డి,ఉపాధ్యక్షులు తాడూరి మహేష్ గౌడ్ అందజేశారు.వారితోపాటు మండల బీసీ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి కొండ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 9వ వర్ధంతి సభను జయప్రదం చేయండి



**అక్షర విజేత గరిడేపల్లి**

గరిడేపల్లి మండలం వెలిగొండ గ్రామంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రాయలసుభాష్ చంద్రబోస్ 9వ వర్ధంతి సభ గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ రవన్న విద్యార్థి దశలోనే విప్లవ రాజకీయాలు పునికి పుచ్చుకొని గోదావరిలోయ గిరిజన రైతంగ ఉద్యమ స్ఫూర్తితో చదువును మధ్యలోనే ఆపివేసి దున్నేవానికే భూమి దక్కాలనే నినాదంతో ఉద్యమ బాట పట్టి అనేక నిర్బంధాలను ఎదుర్కొనే 47 సంవత్సరాలపాటు అజ్ఞాత జీవితం గడిపి గత తొమ్మిది సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించాడని ఆయన చూపిన మార్గంలో పయనించడమే ఆయనకు నిజమైన నివాళు లర్పించిన వాళ్లమని ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళతామన్నారు ఈ నెల 11వ తారీఖున ఖమ్మం పట్టణంలో గొప్ప 9 వ వర్ధంతి సభను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తా ఉన్నామని ఆ సభకు పార్టీ శ్రేణులు కవులు కళాకారులు మేధావులు సానుభూతిపరులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ మా శెట్టిఅంజయ్య చనగాని పెద్ద సాంబయ్య చనగాని లక్ష్మయ్య చనగాని పర్వతాలు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కమిటీ సభ్యులు గండు నాగేశ్వరరావు పార్టీ నాయకులు జిలకర ముత్తయ్య మల్లేష్ బిక్షం ఐఎఫ్టియు నాయకులు కామల్ల శ్రీను యువజన సంఘం నాయకులు వల్లపు దాసు నరేష్ వల్లపు దాసు సతీష్ శ్రీనివాసరెడ్డి ప్రగతిశీల మహిళా సంఘం సభ్యులు వల్లపు దాసు లక్ష్మి పోటు మంగమ్మ మల్లమ్మ సంధ్య కళ్యాణి తదితరులు పాల్గొన్నా

# సీనియర్ బాల్ బ్యాట్మెంటన్ రాష్ట్రస్థాయిలో భూపాలపల్లి జట్టు



అక్షర విజేత ,గణపురం:




తెలంగాణరాష్ట్ర స్థాయి సీనియర్ 45 సంవత్సరాల బాల్ బ్యాడ్మింటన్ విభాగంలో భూపాలపల్లి జట్టు సత్తా చాటింది. బాల్ బాడ్మింటన్ టోర్న మెంట్ ఫ్రెండ్స్ క్లబ్ చొడవరం ఆధ్వర్యంలో చోడవరం లో ఈనెల 1,2, రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు నిర్వహించగా భూపాలపల్లి జిల్లా బాల్ బాడ్మింటన్ జట్టు హైద్రాబాద్ జట్టుతో హోరా హెూరి పోరాడి రెండు జట్లు సమవుజ్జీలుగా నిలిచారు. రన్నర్స్ గా గెలిపొందారు.భూపాలపల్లి జట్టు కెప్టెన్ మాడిశెట్టి రవిందర్ ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభకనబరిచిన భూపాలపల్లి జట్టు సభ్యులు అమద్ పాషా, సదయ్య వెంకన్న శ్రీనివాస్, ఐలయ్య, కుమార్ లు తొలసారిగా ఈ విజయాన్ని సాధించారు. విచేతలకు ఆంధ్రప్రదేశ్ చోడవరం ఎమ్మెల్యే సూర్యన నాగ సన్యాసిరాజు చేతుల మీదుగా షీల్డ్ తో పాటు నగదు రూ. 8 వేలు భూపాలపల్లి జట్టుకు అందజేశారు.విజేతలుగా నిలిచిన భూపాలపల్లి జట్టుకు జిల్లా క్రీడా అధికారి చిర్ర రఘు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన జట్టుకు భూపాలపల్లి జిల్లా' బాల్ బాడ్మింటన్ అధక్షులు తిరుపతి, కారిదర్శి సాంబయ్య, కోశాధికారి, రవిందర్, గణపురం మండల అధ్యక్షుడు మోట పోతుల చందర్ గౌడ్ క్రీడాకారులు సతీష్ మల్లేష్, శంకర్, రాజు కానిస్టేబుల్ సతీష్ గుండెబోయిన తిరుపతి, దుర్గయ్య, రవి, బుచ్చిరెడ్డి, వీర స్వామి అభినందనలు తెలిపారు.

# వెదురుగట్ట శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామంలో ప్రతి యేడు లాగా ఈయేడు కూడా శ్రీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభం అయి ఈనెల 15 వరకు అంగ రంగ వైభవంగా జరుగనున్నాయి . ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు . 6 వ తేది గురువారం నుండి అధ్యయన ఉత్సవముతో ప్రారంభించి పాడ్యమి ఈ నెల 15 వ తేదీ శనివారం వరుకు శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవములు జరుగనున్నాయి. 6 వ తేదీ గురువారం సాయంత్రం 7 గంటలకుఅధ్యాయనోత్సవము (తోళ్లక్కం) తో ప్రారంభ%శీ% ద్రావిడ వేద ప్రబంధ పారాయణము,తీర్థప్రసాద వితరణ 7 వ తేదీ శుక్రవారం రోజున ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు మరియు సాయంత్రం 7 గంటల నుండి ద్రావిడ వేద ప్రబంధ పారాయణము,తీర్థప్రసాద వితరణ. 8 వ తేదీ శనివారం రోజున ఉదయం 7 గంటల నుండి 9గంటల వరకు మరియు సాయంత్రం 7 గంటల నుండి ద్రావిడ వేద ప్రబంధ పారాయణము, (శాత్తుమర) పరమపదోత్సవము తీర్థ ప్రసాద వితరణ. 9 వ తేదీ ఆదివారం రోజున ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు సేవా కాలము తీర్థప్రసాద వితరణ సాయంత్రం 7 గంటల లకు శ్రీ స్వామి వారి ఎదురుకోలు. తదనంతరము తీర్థప్రసాద వితరణ.10 వ తేదీ సోమవారం రోజున ఉదయం విష్వక్సేనారాధన,11-35లకు ధ్వజారొహణ,అంకురారోపణ,సాయంత్రం 4 గంటలకు శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణం మరియు సాయంత్రం 7 గంటలకు అగ్నిప్రతిష్ట, స్థాలిపాకం హెూమము,బలిహారణ, తీర్థప్రసాద వితరణ.11 వ తేదీ మంగళవారం రోజున ఉదయం 8గంటల నుండి సేవాకాలము, నిత్యహెూమము, బలిహారణ, తీర్థప్రసాద వితరణ, సాయంత్రం 7 గంటలకు నిత్యహెూమము, బలిహారణ, తీర్థప్రసాద వితరణ.12 వ తేదీ బుధవారం రోజున ఉదయం 8 గంటలకు నుండి సేవాకాలము, నిత్యహెూమము, బలిహారణ, తీర్థప్రసాద వితరణ, సాయంత్రం 7 గంటలకు నిత్యహెూమము, బలిహారణ, తీర్థప్రసాద వితరణ.13 వ తేదీ గురువారం రోజున ఉదయం 7 గంటలకు సేవాకాలం నిత్యహెూమం,బలిహారణ తీర్థప్రసాద వితరణ సాయంత్రం 4 గంటల నుండి పులిగుట్ట రామస్వామి వద్దకు "శకటోత్సవము" (బండ్లు తిరుగుట) రాత్రి బలిహరణ, తీర్థప్రసాద వితరణ.14 వ తేదీ శుక్రవారం రోజున ఉదయం 7 గంటలకు సేవాకాలం నిత్యహెూమం,బలిహారణ



తీర్థప్రసాద వితరణ. సాయంత్రం 7-00గ0??లకు దీపాలంకరణ,నిత్యహెూమం,బలిహారణ తీర్థప్రసాద వితరణ.15 వ తేదీ శనివారంన ఉదయం 6 గంటల నుండిసేవాకాలము,పారాయణము,రథహెూమము,రథబలి,రథోత్సవము,మధ్యాహన్నం 2 గంటల నుండి శేషహెూమము ,మహాపూర్ణాహుతి, బలిహరణం, తీర్థప్రసాద వితరణ. సాయంత్రం 7 గంటల నుండి ద్వాదశారాధన,పుష్పయాగం,(నాకబలి),సప్త హావరణము,గ్రామబలి,ఏకాంతసేవా,తీర్దప్రసాద వితరణ.పండిత సన్మానం తదితర కార్యకమం తో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

# శ్రద్ధాంజలి ఘటించి, నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు

అక్షర విజేత గరిదేపల్లి



కీ,, శే,,వీరంరెడ్డి వీరారెడ్డి "దశదినకర్మ" కార్యక్రమానికి హాజరై," వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులు.ఈ కార్యక్రమంలో.. గరిడేపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోత్ కృష్ణ నాయక్, హుజూర్ నగర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు కే ఎల్ ఎన్ కౌంటు రెడ్డి,హుజూర్ నగర్ మాజీ జెడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి, సర్వారం పిఏసిఎస్ చైర్మన్ వీరంరెడ్డి శెంబిరెడ్డి, బీఆర్ఎస్ లీగల్ సెల్ కన్వీనర్, అడ్వకేట్ నగేష్ రాథోడ్, మఠంపల్లి మాజీ జెడ్పీటిసి జగన్ నాయక్, గరిడేపల్లి మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణా రెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ లంకెపల్లి నాగార్జున,ఉమ్మడి నల్గొండ జిల్లా బీఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్, కల్మలచెరువు గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలుగురి సత్యనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ లు బానోత్ వెంకటేశ్వర్లు, కుక్కునూరు అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు చంద్ర మౌళి,నట్టే సైదయ్య,బచ్చలకూరి శ్రీను, , సీత్ల తండా గ్రామ శాఖ అధ్యక్షులు రాంబాబు నాయక్, రేగులగడ్డ తండా గ్రామ శాఖ అధ్యక్షులు ధరావత్ నారాయణనాయక్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు జి బాబు నాయక్, రవీందర్ నాయక్, శంకర్ నాయక్

మరియు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కృషి, పట్టుదల ఉంటే నైపుణ్యంతో దేనినైన సాధించవచ్చు

**గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు చక్కటి అవకాశం.**

**మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు.**

అక్షర విజేత, రాయికల్ :









ఎంతోమంది పేద యువతకు వృత్తి విద్య కోర్సుల్లో శిక్షణ ఇచ్చి నైపుణ్యతను పెంచి ఉద్యోగ అవకాశాలు అందించటమే జి.ఎం.ఆర్, ప్రతిమ ఫౌండేషన్ సంస్థల లక్ష్యమని మహారాష్ట్ర మాజీ గవర్నర్ చిన్నమనేని విద్యాసాగర్ రావు తెలిపారు. రాయికల్ పట్టణ కేంద్రంలో ని శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో ప్రతిమ ఫౌండేషన్ సహకారం తో జి.ఎం.ఆర్. వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధి శిక్షణ కోర్సులు అయినా టైలరింగ్ ,బ్యూటిషన్ ,ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ , గృహ ఆరోగ్య సంరక్షణ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు మహారాష్ట్ర మాజీ గవర్నర్ చిన్నమనేని విద్యాసాగర్ రావు చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మూడు నెలల శిక్షణ కాలంలో నేర్చుకున్న కోర్సుల్లో యువతి యువకులు వారి కుటుంబాలకు చేదోడు వాదోడుగాఎలా సహాయపడుతున్నమో సభాముఖంగా అనుభవాలను పంచుకున్నారు. అనంతరం మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు మాట్లాడుతూ ఏందిరా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి మండలంలో నిరుద్యోగ యువత కోసం నైపుణ్య అభివృద్ధి శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, సంస్థాగత సామాజిక బాధ్యత(సి.ఎస్.ఆర్ ) కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సంబంధించిన సంస్థలు ముందుకు వచ్చి ఎంతోమంది పేద యువతకు మూర్తి విద్య కోర్సుల్లో శిక్షణ ఇచ్చి నైపుణ్యతను పెంచి ఉద్యోగ అవకాశాలు అందించాలని, ప్రతి వ్యక్తి సామాజిక బాధ్యతను కలిగి ఉండాలని అన్నారు. ఆదివాసి గిరిజన గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు వృత్తి విద్య కోర్సుల్లో శిక్షణనిచ్చే నైపుణ్యత కేంద్రాలు కల్పించే అభివృద్ధిని అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను సాధించాలని విద్యాసాగర్ రావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోజి.ఎం.ఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ప్రోగ్రాం అధికారిమహేష్,ప్రతిమ ఫౌండేషన్ మార్కెటింగ్ మేనేజర్ కౌశిక్,ఫౌండేషన్ మేనేజర్ వంగ గీతారెడ్డి, చిన్న జీయర్ ట్రస్ట్ ఇన్చార్జి ఏ.ఎం. రాజు రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధులు డా.రాజారెడ్డి,రఘుపతి,శ్యామల, వికాస తరంగిణి సభ్యులు గన్నవరం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# గత 25 ఎండ్లుగా విధులు నిర్వహిస్తున్నాము

**మమ్ములను తొలగించి,ఎక్స్ సర్వీస్ వారిని విధులకు తీసుకోవద్దు**

**ఎమ్మెల్యే ను కలసి విన్నవించిన**

**అగ్రీ వర్సిటీ సెక్యూరిటీ గార్డులు**

అక్షరవిజేత రాజేంద్రనగర్



గత 25 ఎండ్లనుండి అగ్రీ వర్సిటీలో సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తువర్సిటిని కన్నీటి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నామని,

అలాంటిది,మా అందరిని విధులనుండి తొలగించి,మా పోట్ట కోట్టి,ఎక్స్ సర్వీస్ సెక్యూరిటీ గార్డులను విధులకు తీసుకుంటారని ప్రచారం జరుగుతుందని,అగ్రీ వర్సిటీ సెక్యూరిటీ గార్డులు అన్నారు. ఈ మేరకు తమకు న్యాయం చేయాలంటూ స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో కలసి తమ గోడును వెళ్ళబోసుకున్నారు.తమను విధుల నుండి తొలగిస్తే,మా కుటుంబాలు రోడ్డున పడుతాయని ఎమ్మెల్యే వద్ద వాపోయారు. విధుల నుండి తొలగించకుండ ప్రత్యేక చోరవ చూపాలని కోరారు. దింతో వెంటనే అగ్రీ వర్సిటీ ఉపకులపతి ఆల్దాస్ జానయ్య తో చరవాణిలో మాట్లాడి,స్థానిక సెక్యూరిటీ గార్డులకు అన్యాయం చేయవద్దని ఎమ్మెల్యే అన్నారు.

**సెక్యూరిటీ గార్డులకు రాజకీయ నేతల మద్దతు**

అగ్రీ వర్సిటీ సెక్యూరిటీ గార్డులకు పలువురు స్థానిక రాజకీయ నేతల మద్దతు తెలిపారు. సెక్యూరిటీ గార్డులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని, సంపూర్ణ మద్దతుగా ఉంటుందన్నారు. అవసరమైనతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, ఎమ్మెల్యే నేతృత్వంలో కలసి సమస్యను వివరిస్తామని మైలార్దేవపల్లి డివిజన్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు ధనుంజయ్, సీనియర్ నాయకులు డేవిడ్, శ్రీనివాస్ యాదవ్, అన్నారు.ఎమ్మెల్యే ను కలసిన వారిలో సెక్యూరిటీ గార్డులు సన్నీ,బాలయ్య,రాము,ముక్క నర్సింహా,రవి,యాదయ్య,హరికృష్ణ, తదితరులు ఉన్నారు.

# కొండపోచమ్మ సాగర్ నీటి విడుదలకు ఎంపీ రఘునందన్ రావుకు వినతి పత్రం అందజేత



**- బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి రాంరెడ్డి,ఉపాధ్యక్షులు తాడూరి మహేష్ గౌడ్**

అక్షర విజేత గజ్వేల్

మర్కూక్ మండల కేంద్రంలో ఉన్న కొండపోచమ్మ సాగర్ లోకి నీటిని విడుదల చేసి సాగర్ నుండి కాలువల సహాయంతో శ్రీగిరిపల్లి,అంగడి కిష్టాపూర్,చేబర్తి చుట్టూ ఉన్న భూములకు నీటిని విడుదల చేయించాలని మర్కుక్ మండల రైతులు,బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి రాంరెడ్డి,ఉపాధ్యక్షులు తాడూరి మహేష్ గౌడ్ సహకారంతో మెదక్ ఎంపీ రఘునందన్ రావు ను కలసి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీ రఘునందన్ రావు సానుకూలంగా స్పందించి ఈఎల్ సి అధికారులకు ఫోన్ చేసి ఎట్టి పరిస్థితుల్లో కోనాపూర్ పంప్ హౌస్ నుండి కొండపోచమ్మ సాగర్ లోకి నీటిని విడుదల చేయాలని,అనంతరం శ్రీగిరిపల్లి అంగడి కిష్టాపూర్ చేబర్తి,కాలువలో నీటిని నింపి రైతులను ఆదుకోవాలని సూచించారు.ఈ కొండ పోచమ్మ సాగర్ నీటిపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులని ఆగం చేయవద్దని అన్నారు.ప్రాజెక్టు ద్వారా నీటిని రైతులకు చేరవేయ విషయంలో ఈఎల్ సి అధికారులు నిర్లక్ష్యం పాటిస్తే,పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఫోన్ కాల్ కు వెంటనే ఈఎల్ సి అధికారులు స్పందించి పంపు హౌస్ ల ద్వారా కొండపోచమ్మ సాగర్ లోకి నీటిని నింపి శ్రీగిరి పల్లి,అంగడి కిష్టాపూర్,చేబర్తి గ్రామాల రైతులకు అండగా నిలుస్తామని భరోసా కల్పించారు.రైతుల సమస్యను పట్టించుకోని వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించినందుకు ఎంపీ రఘునందన్ రావును రైతులు బిజెపి నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల కార్యదర్శి కొండ బాలకృష్ణ,మండలం బిసి మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు ముఖ్యమంత్రివా ఓల్డ్ సిటికి ముఖ్యమంత్రివా..?

## సీఎం రేవంత్ వైఖరి పై అర్బన్ ఎమ్మెల్యే ధ్వజం

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి





రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన విధానం చూస్తుంటే ఆయన తెలంగాణకు ముఖ్యమంత్రా, ఓల్డ్ సిటికి ముఖ్యమంత్రా అని అనుమానం కలుగుతుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. బుధవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. పాలనలో పూర్తిగా వైఫల్యం చెందిన రేవంత్ రెడ్డి, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా డైవర్షన్ రాజకీయాలను నడిపిస్తున్నారని విమర్శించారు. ఎస్ ఎల్ బీ సీ ఘటన, శాంతి భద్రతల సమస్య, ప్రజా తిరుగుబాటు, బీజేపీ ఎదుగుదల ఇవన్నీ ఓర్చుకోలేక కిషన్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

కిషన్ రెడ్డి కృషి వల్లే మామూనూరు ఎయిర్ పోర్ట్, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, రామగుండం ఎరువుల పునరుద్ధరణ,సమ్మక్క-సరళమ్మ ట్రైబల్ యూనివర్సిటీ వంటి ప్రాజెక్టులకు కేంద్రం మద్దతు అందించిందని స్పష్టం చేశారు.బీజేపీ 8 ఎమ్మెల్యేలు, 8 ఎంపీలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడంతో రేవంత్ రెడ్డి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో అభివృద్ధి ప్రాజెక్టులకు బీజేపీ అడ్డుపడిందా? రేవంత్ రెడ్డి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'ఓటుకు నోటు' కేసులో దొరికినవారు బీజేపీ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి బహిర్గతం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హిందువులను చిన్నచూపు చూస్తూ, ఓటు బ్యాంకు కోసం మతపరమైన ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. రంజాన్ సందర్భంగా 10వ తరగతి ప్రీఫైనల్ పరీక్షల షెడ్యూల్ మార్చడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్నం భోజన సమయంలో పిల్లలను ఇబ్బంది పెట్టేలా టైం టేబుల్ మార్చడం ఏంటని, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మార్చే సమయం దగ్గర్లోనే ఉంది అని హెచ్చరించారు.

రేవంత్ రెడ్డి హిందువుల ఓట్ల కోసం దేవతల మీద ప్రమాణం చేసి గెలిచాక, ఓ వర్గానికి జీ హుజుర్ అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

జమియతే ఇస్లామిక్ నిషేధిత సంస్థల కార్యక్రమాలకు ప్రభుత్వ ధనం ఖర్చు చేయడాన్ని తప్పుబట్టారు.

బీజేపీ మాత్రమే తెలంగాణ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంది. రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలకు తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానంతో పాటు పండ్ల పంపిణీ..

### దాతల సహకారంతో 1412 రోజులుగా
### అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం...
### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్...



అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1412 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం లక్ష్మీ గణపతి కాంప్లెక్స్, రాజన్న, భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదానంతో పాటు పండ్లను పంపిణీ



చేశారు. పేదల అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలనుకునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, నాగుల చంద్రశేఖర్, వొడ్యాల వేణు, పొలాస రాజేందర్, చల్లా సత్తయ్య, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్, మఠం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

జిల్లాలోని పలు ఇంటర్మీడియట్ ఫస్టియర్ పరీక్ష కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, సహస్ర జూనియర్ కళాశాల, సాయి శ్రీ జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ ఫస్టియర్ పరీక్ష కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సహస్ర జూనియర్ కళాశాల, సాయి శ్రీ జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా కలెక్టర్ పరిశీలించారు.మొదటి రోజు 132 మంది విద్యార్థులు గైర్హాజరు..జిల్లావ్యాప్తంగా ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. జనరల్ విద్యార్థులు 3,551, అలాగే ఒకేషనల్ విద్యార్థులు 513 మంది మొత్తం కలిపి 4,064 మంది హాజరు కావాల్సి ఉండగా, జనరల్ 3,470, అలాగే ఒకేషనల్ విద్యార్థులు 462 మంది హాజరయ్యారు. జనరల్ 81, అలాగే ఒకేషనల్ విద్యార్థులు 51 మంది పరీక్షకు గైర్హాజరయ్యారు.

# చంద్రంపేట పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు..



అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల అర్బన్ చంద్రంపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సైన్స్ ఎగ్జిబిట్స్ అందరిని ఆలోచింపచేసాయి. సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ మరియు అంజలి విద్యార్థులను ఉత్తేజితం చేసి వారిచే అద్భుతమైన ప్రయోగాలు చేయించారు. విద్యార్థులు తయారు చేసిన ఈ ఎగ్జిబిట్స్ ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని, శాస్త్రీయ వైఖరి పెంపొందడానికి తోడ్పడతాయని, మూఢ నమ్మకాలను పారద్రోలడానికి సైన్స్ ఏకైక అస్త్రంగా పనిచేస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనమాలై శ్రీనివాస్ పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ఎక్సిబిట్స్ ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను అందించారు. అలాగే సైన్స్ ఉపాధ్యాయులను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సామల దేవమని, కైరి పద్మ, కొండి కొప్పుల రవి, గువల కొండ శ్రీనివాస్, వేముల అంజలి, ముంజ రమ, ఒద్యారం మధుసూదన్, త్రివేణి, లత మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





# తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలకు ఫర్నిచర్

### అందజేసిన బిటిఆర్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం మండలం తుమ్మలూరు రెవిన్యూ పరిధిలోని బి టి ఆర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాతలు డి .జె .జగన్నాథ రాజు,స్ .నర్సింహారెడ్డి (సింహారెడ్డి) తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలకు టీచర్ టేబుల్స్ ని అందజేశారు.

మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకి నాణ్యమైన విద్య, మెరుగైన సదుపాయాలు అందించటం కోసం భవిష్యత్తులో బి టి ఆర్,ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరుపున మరిన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిప్రకాష్ , బి టి ఆర్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు జె ఎస్ ఎన్ .రెడ్డి, కే .నాగేశ్వరావు, ఎన్,చంద్రశేఖర్ గ్రామ యువకులు యాదగిరి, బాబు, తదితరులు పాల్గొన్నారు.



# ఇఫ్తార్ సమయంలో వాహనాలకు చాలాన్ విధిస్తున్న పోలీసులు

### నిలదీసిన ఎంఐఎం నాయకుడు షాబాజ్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

నగరంలోని అహ్మది మార్కెట్ లో ట్రాఫిక్ పోలీసులు ఇఫ్తార్ సమయంలో ట్రాఫిక్ చాలాన్లు విధించాడాన్ని ఎంఐఎం నాయకుడు ఎండి షాబాజ్ అహ్మద్ ఆగ్రహం వ్యక్తం చేసారు. చాలాన్లు విధిస్తున్న పోలీసు అధికారులను నిలదీసారు. ఇఫ్తార్ సమయంలో ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన పోలీసులు చాలాన్లను విధించాడాన్ని ఆయన తప్పుబట్టారు. వాహనాలకు విధించిన చాలాన్లను రద్దు చేయించారు. ఎంఐఎం నాయకుడు షాబాజ్ అహ్మద్ కు స్థానికులు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు.



## పి.అండ్.టి కాలనీలో అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించిన

**బండ్లగూడ జాగీర్ టౌన్ ప్లానింగ్ అధికారులు**



**అక్షర విజేత రాజేంద్రనగర్**

రాజేంద్రనగర్ నియోజకవర్గ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పి.అండ్.టి కాలనీ స్పెషల్ బ్లాక్ లో అనుమతులకు విరుదంగా నిర్మిస్తున్న భవనాన్ని బుధవారం బండ్లగూడ జాగీర్ టౌన్ ప్లానింగ్ అధికారులు జేసీబి సహాయంతో కూల్చివేతలు చేపట్టారు.మళ్ళీ అక్రమ నిర్మాణం చేపడితే కఠినంగా వ్యవహారిస్తామని కమిషన్ శరత్ చంద్ర హెచ్చరించారు.

**అధికారుల తీరు పై ఆగ్రహం**

టీపు ఖాన్ బ్రిడ్జ్ నుండి చేవెళ్ల వెళ్లే ప్రధాన రహదారిపై అనుమతులకు విరుదంగా షేడ్ల నిర్మాణం జరుగుతుందని గతంలో జాగీర్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేసారని స్థానికులు అన్నారు. అలాంటిది మళ్ళీ ఏధేచ్ఛగా అధికారుల అండదండలతోనే చకచకా షేడ్ల నిర్మాణా పనులు జరుగుతున్నాయని వాటి పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులను మచ్చిక చేసుకుంటే అక్రమ మైన సక్రమమవుతుందా అని జాగీర్ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలా జాగిర్లో పదుల కొద్ది అక్రమ నిర్మాణాలు ఉన్నాయని వాటిపై కూడా తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల ఉన్నతాధికారులకు జాగిర్ అధికారులపై ఫిర్యాదు చేసేందుకు వెనకాడబోమని హెచ్చరించారు.

## దుర్గంచెర్వం గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**అక్షర విజేత మోమిన్ పేట్**

మోమిన్ పెట్ మండలంలోని దుర్గం చెరువు గ్రామంలోప్రతి ఒక్కరు భక్తి బావనతొ భగవంతుడిని ధ్యానం ద్వారా ముక్తిని పొందే అవకాశం లభించిందని అంటూ మోమిన్ పేట మండలం దుర్గంచెర్వు గ్రామంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి జాతర మహోత్సవాలలో బాగంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ జాతర మహోత్సవాలలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నర్సోత్తం రెడ్డి, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంటు వెంకటేశం






ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు సత్యనారాయణ గౌడ్, దేవాలయ కమిటీ చైర్మన్ రమేష్ పటేల్, మంగళి శంకరయ్య గుట్ట మీది జంగయ్య బంటు శ్రీశైలం లచ్చావుల్ల మరియమ్మ గడ్డ అమృతమ్మ మంతూరి మల్లయ్య లచ్చ వల్ల మోహను వార్డ్ నెంబర్ చిన్న గొల్ల శ్రీనివాస్ ఫీల్డ్ అసిస్టెంటూ తలారి జనార్ధన్ ప్రజాప్రతినిధులు, నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణ, పల్లె నర్సింలు, ఎం జనార్ధన్, మొగులయ్య, పండుగల సాయిలు, మాజీ సర్పంచ్ హరి శంకర్ మాజీ సర్పంచ్ వేమారెడ్డి మాజీ సర్పంచ్ కొండకల్ మల్లయ్య మాజీ ఎంపీటీసీ కుశల్ కుమార్ డప్పుల బృందం భజన బృందాలు సదాశివపేట్ మొ రంగాపల్లి వెల్చాల్ దుర్గం చెరువు భజన బృందాలు పాల్గొనడం జరిగింది అన్నదాతలు శ్రీమతి శ్రీ మఠం సునీత శివకుమార్ స్వామి మై ఫ్రెండ్ షరీఫ్ గ్రామ ప్రజలంతా పాల్గొనడం జరిగింది.

## అక్రమంగా మట్టి తవ్వి రవాణా చేస్తున్న టిప్పర్లను పట్టుకున్న

# సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మర్కుక్ పోలీస్ సిబ్బంది

**నాలుగు టిప్పర్లు, జెసిపి,హిటాచి స్వాధీనం**
**మర్క్యూక్ ఎస్సై దామోదర్**






**అక్షర విజేత గజ్వేల్:**

మర్కుక్ మండలం కర్కపట్ల గ్రామ సమీపంలో ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా మట్టిని తవ్వి అక్రమ రవాణా చేస్తున్న టిప్పర్ ట్రాక్టర్ మరియు జెసిపి ని సిద్దిపేట టాస్క్ ఫోర్స్,మర్కుక్ పోలీసులు కట్టుకున్నారు. అక్రమానికి పాల్పడిన వారందరూ రామలింగం పల్లి, గోపాల్ పూర్, కరకపట్ల, చీరాల వాసులుగా గుర్తించారు. ఈ అక్రమ రవాణాకు టి ఎస్ 08యు డి =0148, టి ఎస్ 08యు -5190, ఎపి 31టి ఎన్ -0459, టి ఎస్ 08యుఏ 7677 నెంబర్ల గల టిప్పర్లు అని తెలియజేశారు. వీటితోపాటు హిటాచిమరియు ఒక జెసిపి ఉందని, కరకపట్ల గ్రామ శివారులో ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా మట్టి తవ్వి టిప్పర్ లో నింపుకొని అక్రమ వ్యాపారం చేయుచున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు మర్కుక్ పోలీసులు వెళ్లి పట్టుకున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా మర్కుక్ ఎస్ఐ దామోదర్ టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడం ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, మట్టి తవ్వి అక్రమ రవాణా చేసిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక%బ% కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో,పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు కలిగిన రవాణా చేసిన మరియు మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం%బ% జరుగుతుందన్నారు. అనంతరం మర్కు పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.




# నేడు మహేశ్వరంలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

**మహేశ్వరానికి ప్రపంచ స్థాయి పరిశ్రమలు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**





**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు.రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి, ఐటీ మంత్రి, శ్రీధర్ బాబు, పర్యటన నేడు మహేశ్వరం నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నారని కేఎల్ఆర్, చెప్పారు. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, డీసీపీ సునీతారెడ్డి, సహా పోలీస్ విభాగాధిపతులతో కలిసి మంత్రి పర్యటన స్థలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి, మాట్లాడుతూ... ఫోర్త్ సిటీతో మహానగరంగా మారే ఈ ప్రాంతంలో ఆధునిక హంగులతో డీసీపీ కార్యాలయం నిర్మించనున్నాట్లు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వం శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు కేఎల్ఆర్.జెన్నాయిగూడలో ప్రపంచ స్థాయి హంగులతో ఏర్పాటు కానున్న లెన్స్ కార్ట్ పరిశ్రమ భూమిని పరిశీలించారు.ఈ పరిశ్రమలో స్థానికులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని లెన్స్ కార్ట్ ప్రతినిధులను కిచ్చెన్నగారు, కోరారు.ప్రభుత్వ భూమిలో జరిగిన ఆక్రమణలను వెంటనే తొలగించాలని పోలీసులకు సూచించారు కేఎల్ఆర్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు నరసింహ, బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, కృష్ణానాయక్, కాకి ఈశ్వర్ ముదిరాజ్, సుభాన్ యాదవ్, సరికొండ పాండు, రాజు, నడికుడి శివ, రాజు నాయక్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**అక్షర విజేత, రాయికల్:**

వినా !వెంకటేశం నానాధో,నానాథ సదా వెంకటేశం స్మరామి! స్మరామి హరే వెంకటేశం! ప్రసీద, ప్రసిద ప్రియం వెంకటేశం ప్రయచ్ఛ ప్రయచ్ఛ ! శ్లోకం తో కీర్తిస్తున్న తన భక్తులను కాపాడే లోక రక్షకుడు, కలియుగ దైవం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఇటిక్యాల గ్రామంలో జరగనున్నాయి. రాయికల్ మండలము ఇటిక్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 6వ తేదీ గురువారము నుండి మార్చి 15వ తేదీ వరకు నిర్వహిస్తామని ఆలయ నిర్వహకులు చిన్నమనేని విష్ణువర్ధన్ రావు, వంశవర్ధన్ రావు

